# తొలి అక్షరం

Tholi Aksharam.com

మా అక్షరమే మీ ఆయుధం

## తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 160 సోమవారం 22-04-2024 పేజీలు : 5



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దినపత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


# బీ ఫారం తీసుకున్న ప్రతి అభ్యర్థి గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టాలి: చంద్రబాబు

**రాష్ట్రానికి జగన్ మోహన్ రెడ్డి ఏం చేసాడో చెప్పుకోలేకే డ్రామాలకు తెరతీస్తున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శించారు. పెన్షన్ల విషయంలో జగన్ చేసిన కుట్రలు, ఆడిన గులకరాయి డ్రామాను ప్రజలు ఛీ కొట్టారన్నారు. ప్రజాగళానికి వస్తున్న స్పందనే జగన్ పతనాన్ని చాటిచెప్తోందన్నారు.**

**పార్లమెంట్, శాసనసభకు పోటీ చేసే అభ్యర్థులకు చంద్రబాబు ఇవాళ ఉండవల్లిలోని తన నివాసంలో బీ ఫారాలు అందించారు. శ్రీకాకుళం జిల్లా నుండి మొదలు పెట్టి వరుసగా జిల్లాల వారీగా అభ్యర్థులకు బీ ఫారాలు తన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..."బీ ఫారాలు తీసుకున్న ప్రతి అభ్యర్థీ గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టాలి. ప్రజలు, కార్యకర్తల అభీష్టం మేరకే అభ్యర్థులను ఎంపిక చేశాం. రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితుల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రజలు గెలవాలి... రాష్ట్రం నిలవాలన్నదే మన నినాదం.**



3 పార్టీల నేతల మధ్య సమన్వయం ఉండాలి... ఓటు బదిలీ జరగాలి. కొందరు వైసీపీలో సీటు ఇస్తానన్నా తీసుకోకుండా బయటకు వచ్చారు. వైసీపీ నుంచి మంచి వాళ్లను మాత్రమే టీడీపీలోకి తీసుకుని నేను సీట్లు ఇచ్చా. పార్టీలో కొత్తగా చేరిన వారు పార్టీ లైన్ ప్రకారం నడుచుకోవాలి. ఎన్నికలకు ఇక 22 రోజుల సమయమే ఉంది... ప్రచారానికి 20 రోజులే ఉంది. ఈ 20 రోజులు మీకు ఎంతో కీలకం. నేను ఇప్పటికే 40కి పైగా ప్రజాగళం సభలు నిర్వహించాను. పలు సభలు పవన్ కళ్యాణ్ తోనూ కలిసి నిర్వహించాను.

రాక్షసులతో యుద్ధం చేస్తున్నాం... ప్రతి ఒక్కరూ సంకల్పంతో ముందుకెళ్లండి. లేనిది ఉన్నట్లు... ఉన్నది లేనట్లు చెప్పడంలో జగన్ నేర్పరి. ప్రతిసారీ సానుభూతితో గెలవాలని చూస్తున్నాడు. తండ్రి అధికారంలో ఉన్నప్పుడు రూ.43 వేల కోట్లు అక్రమంగా సంపాదించారని సీబీఐ నిర్ధారిస్తే... దాన్ని నిరూపించుకోకుండా తనపై అక్రమ కేసులు పెట్టారని ప్రచారం చేసుకున్నాడు. జగన్ బస్సుయాత్రలో వాళ్లే కరెంట్ తీసేసుకున్నారు... చీకట్లో నేను దాడి చేయించానని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఘటన జరిగిన కొద్ది క్షణాలకే ప్లకార్డులు పట్టుకుని వచ్చి ధర్నాలు చేశారు. ఇందులో బొండా ఉమా ప్రమేయం ఉందని రాయి విసిరిన వ్యక్తితో చెప్పించేలా కుట్రలు చేస్తున్నారు. పెన్షన్ల పంపిణీకి నిధుల్లేకుండా చేశారు... కానీ, వాలంటీర్లతో పంపిణీ చేయొద్దనడంతో పెన్షన్లు ఆగిపోయాయని విష ప్రచారం చేశారు. జగనే అందరినీ అంతం చేయడానికి ప్రయత్నిస్తూ... తనను అంతం చేయడానికి వస్తున్నారని ఎదుటివారిపై బురదజల్లుతున్నారు. అమరావతి, పోలవరంను విధ్వంసం చేశాడు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకున్నాడు.

కేడర్ తో ప్రతి అభ్యర్థీ అనుసంధానం కావాలి. అన్ని వర్గాల్లో జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది...మళ్లీ రాష్ట్రంలో మంచి రోజులు రాబోతున్నాయని ప్రజలకు తెలియజేయండి" అని చంద్రబాబు టీడీపీ అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు.టీడీపీ అధినేత చంద్రబాబు ఇవాళ తిరుపతి జిల్లా సత్యవేడులో ప్రజాగళం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... నీ తాత జాగీరు అని రాష్ట్రంలో దోపిడీ చేస్తున్నావా? నువ్వు దోచుకుంటే ప్రశ్నించకూడదా? అంటూ సీఎం జగన్ పై ధ్వజమెత్తారు. ప్రజలు తిరుగుబాటు చేస్తే పరారవుతారు వీళ్లు... ఆ తిరుగుబాటు సత్యవేడు నుంచి ప్రారంభించాలి అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

"అసెంబ్లీ సాక్షిగా బూతులు తిడతారు. ఎవడైతే ఎక్కువ బూతులు తిడతాడో వాడికి మంత్రి పదవి! ఇంకా ఎక్కువ బూతులు తిడితే వాడికి ప్రమోషన్! నా మీద దాడి చేయించిన వాడికి ఒక మంత్రి పదవి! నా మిత్రుడు పవన్ కల్యాణ్ పై దాడి చూశారా? పవన్ కల్యాణ్ రాజకీయాల్లోకి వస్తే నీకెందుకంత కడుపుమంట? ఒక నీతి నిజాయతీతో రాష్ట్రం కోసం ముందుకు వచ్చిన వ్యక్తి పవన్ కల్యాణ్. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని, కూటమి ఏర్పడాలని చెప్పిన మొదటి వ్యక్తి పవన్ కల్యాణ్. అలాంటి వ్యక్తిని నోటికొచ్చినట్టు మాట్లాడతావా? రాష్ట్రమంతా దోచేసిన నువ్వా ఆయనపై అవినీతి ఆరోపణలు చేసేది? నువ్వు ఆయన కాలి గోటికి కూడా సరిపోవు. ఇవాళ పవన్ ఒక సినిమాలో నటిస్తే డబ్బులు ఇస్తారు... సూపర్ స్టార్ ఆయన! రాజకీయాలు లేకపోతే ఈ జగన్ మోహన్ రెడ్డి ఒక్క నయా పైసాకు పనికొస్తాడా? ఏదైనా ఒక్క పని చేసే సత్తా ఉందా నీకు? నువ్వు ఆయన పెళ్లాల గురించి మాట్లాడతావా? అందుకే ఆయన అన్నాడు... ఓకే, నువ్వు కూడా రారా నీతో కూడా సంసారం చేస్తానన్నాడు. సిగ్గున్న వాడైతే జగన్ మోహన్ రెడ్డి మాట్లాడతాడా? అందుకే అంటున్నా... వెళ్లి పవన్ కల్యాణ్ తో సంసారం చెయ్... అప్పుడైనా నీకు బుద్ధి వస్తుంది" అంటూ చంద్రబాబు సీఎం జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇవాళ పవన్ కల్యాణ్ రాజానగరం వారాహి విజయభేరి సభలో సీఎం జగన్ ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. సీఎం జగన్ నిన్న కాకినాడ సభలో మాట్లాడుతూ, ప్యాకేజి స్టార్ కు పెళ్లిళ్లే కాదు నియోజకవర్గాలు కూడా నాలుగయ్యాయి అని వ్యంగ్యం ప్రదర్శించారు. ఈ వ్యాఖ్యలకు పవన్ ఇవాళ బదులిచ్చారు. "పరదాల మహారాణీ... నిన్న నాతో చాలామంది చెప్పారు. సార్ నిన్న మీ నాలుగో పెళ్లానికి చాలా అవమానం జరిగిందని చెప్పారు. నువ్వు నా గురించి పెళ్లాం అని మరోసారి మాట్లాడితే, జగన్ నా నాలుగో పెళ్లాం అని జనాలు మాట్లాడతారు జాగ్రత్త!" అంటూ వార్నింగ్ ఇచ్చారు.

# నా జీవితంలోంచి వెళ్లిపోయిన ఆడబిడ్డల గురించి మాట్లాడతావేం!: పవన్

**భీమవరంలో వారాహి విజయభేరి సభ-సీఎం జగన్ పై నిప్పులు చెరిగిన పవన్ కళ్యాణ్- జగన్ నోరు ఎలా ఉంది? అంటూ ఫైర్**

పశ్చిమ గోదావరి:పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించిన వారాహి విజయభేరి సభలో జనసేనాని పవన్ కళ్యాణ్ సీఎం జగన్ పై నిప్పులు చెరిగారు. 151 మంది ఎమ్మెల్యేలు, 30 మంది ఎంపీలను కలిగివున్న జగన్ వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. "ఏం జగన్... నోరు ఎలా ఉంది? మీ అర్ధాంగి భారతి గారిని పెళ్లాం అంటే నచ్చుతుందా? జగన్ పెళ్లాం భారతి గారు అంటే నీకు కోపం రాదా? మా వ్యక్తిగత జీవితాల గురించి నీ నోటికి ఏదొస్తే అది మాట్లాడతావా? నీకు బుద్ధుందా... ఏమాత్రం ఇంగిత జ్ఞానం ఉందా? నువ్వొక ముఖ్యమంత్రివేనా? అరే... ఎవరి వ్యక్తిగత జీవితాల్లో ఒడిదుడుకులు ఉండవు? అందరి సంసారాలు బాగున్నాయా? కుటుంబాలు అన్నాక గొడవలు ఉండవా? భార్యాభర్తల మధ్య సఖ్యత లేకపోతే విడిపోతారు... నా జీవితంలోంచి వెళ్లిపోయిన ఆడబిడ్డల గురించి మాట్లాడుతూ ముగ్గురు పెళ్లాలు ముగ్గురు పెళ్లాలు అంటావు... మూరుడా...! దిగజారిపోయి మాట్లాడుతున్నావు... ఏం, ఒళ్లెలా ఉంది నీకు? భయపడతాం అనుకుంటున్నావా? జాగ్రత్తగా మాట్లాడు" అంటూ పవన్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్



పశ్చిమ గోదావరి జిల్లాలో కూటమి అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారానికి విచ్చేశారు. నరసాపురంలో వారాహి విజయభేరి సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తూ... సీఎం జగన్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. జగన్ ఈ మధ్యన సభల్లో ఎక్కువ మాట్లాడుతున్నాడని అన్నారు. జగన్ కు ఒకటే చెబుతున్నా... జగన్ నువ్వు శివశివానీ స్కూల్లో టెన్త్, ఇంటర్ పేపర్లు లీక్ చేస్తున్న సమయంలో నేను చేగువేరా గురించి చదువుతున్నా, నోవమ్ చోమ్ స్కీ వంటి పెద్దవాళ్ల గురించి చదువుతున్నా అని వ్యాఖ్యానించారు.

# టెక్ సిటీని ట్యాంకర్ సిటీగా మార్చారు.. బెంగళూరు నీటి కరువుపై ప్రధాని మోదీ

- కాంగ్రెస్ సర్కారుపై మండిపడ్డ ప్రధాని
- దేశాన్ని అన్నిరంగాల్లో గ్లోబల్ హబ్‌గా మారుస్తానని హామీ
- ఇండియా కూటమికి మాత్రం మోదీని తప్పించడమే లక్ష్యమని విమర్శ

బెంగళూరు:టెక్ సిటీని ట్యాంకర్ సిటీగా మార్చిన ఘనత కాంగ్రెస్ సర్కారుకే దక్కుతుందని బెంగళూరు నీటి కటకటపై ప్రధాని నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బెంగళూరులో జరిగిన ర్యాలీలో మోదీ మాట్లాడుతూ.. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతూ అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలపాలని మోదీ కష్టపడుతున్నాడని చెప్పారు. అయితే, ప్రతిపక్ష ఇండియా కూటమి నేతలు మాత్రం మోదీని తొలగించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. అయితే, ఈ విమర్శలను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తిప్పికొట్టారు. వరదలు, కరువుతో కర్ణాటక ఇబ్బందిపడుతుంటే ప్రధాని మోదీ ఎక్కడున్నారని ప్రశ్నించారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ.. కర్ణాటకను యాంటీ ఇన్వెస్టిమెంట్, యాంటీ ఎంట్రప్రెన్యూర్ షిప్, యాంటీ ప్రైవేట్ సెక్టార్, యాంటీ టాక్స్ పేయర్, యాంటీ వెల్త్ క్రియేటర్ గా కాంగ్రెస్ సర్కారు తీర్చిదిద్దిందని విమర్శించారు. అయితే, మోదీ మాత్రం దేశాన్ని గ్రీన్ ఎనర్జీ హబ్ గా, ఫార్మా హబ్ గా, ఎలక్ట్రానిక్స్ హబ్ గా, ఎలక్ట్రికల్ వెహికల్ హబ్ గా, గ్లోబల్ ఇన్నొవేషన్ హబ్ గా తీర్చిదిద్దాలని, తద్వారా ఇండియాను గ్లోబల్ ఎకానమీ హబ్ గా మార్చాలని కష్టపడుతున్నాడని వివరించారు.దేశంలో ఇప్పటికే 5జీ అందుబాటులోకి తెచ్చామని, త్వరలోనే 6జీ తీసుకొస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. ఇది మోదీ గ్యారంటీ అని చెప్పారు. దేశానికి ఆర్టిఫిషియల్



ఇంటెలిజెన్స్ తీసుకొస్తామని మోదీ హామీ ఇస్తుంటే ప్రతిపక్షాల కూటమి మాత్రం మోదీని తొలగిస్తామని చెబుతోందని, చంద్రయాన్ ద్వారా ప్రపంచ దేశాల ముందు భారతీయులు గర్వించేలా చేస్తానని మోదీ హామీ ఇస్తుంటే.. ఇండియా కూటమి నేతలు మాత్రం మోదీని తొలగిస్తామని హామీ ఇస్తున్నారని విమర్శించారు.కర్ణాటక రాష్ట్ర ప్రజల కలలను సాకారం చేసేందుకు జనతాదళ్ సెక్యులర్ (జేడీయూ), బీజేపీ కలిసి పనిచేస్తాయని మోదీ చెప్పారు. 'మీ కలలను సాకారం చేస్తామని నేను గ్యారంటీ ఇస్తున్నా..

# బీజేపీది ప్రజల మేనిఫెస్టో- కిషన్‌రెడ్డి



హైదరాబాద్: బీజేపీ మేనిఫెస్టో ప్రజల మేనిఫెస్టో అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి బీజేపీ లోక్ సభ ఎన్నికల మేనిఫెస్టో తెలుగు వెర్షన్ 'మన మోడీ గ్యారంటీ 2024' పేరుతో విడుదల చేశారు.%ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ మోడీ గ్యారంటీ అంటే కచ్చితంగా అమలుచేసేస్తారని చెప్పారు. 2047 వికసిత భారత్ పేరుతో బీజేపీ ముందుకెళ్తోందన్నారు. అవినీతి, బంధుప్రీతిని కాంగ్రెస్ పూర్తిగా వదిలిపెట్టలేదని విమర్శించారు. కాగా మోడీ గ్యారెంటీ, 2047 నాటికి వికసిత భారత్ థీమ్ తో బీజేపీ రూపొందించిన జాతీయ మేనిఫెస్టోను వారం ప్రధాని మోడీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్ తదితరులు కలిసి విడుదల చేయగా తాజాగా ఇవాళ తెలంగాణలో తెలుగు మేనిఫెస్టోను రాష్ట్ర నేతలు విడుదల చేశారు. కాగా బీజేపీ ప్రకటించిన మేనిఫెస్టోలో 14 అంశాలను చేర్చారు. మూడు కోట్ల ఇళ్ల నిర్మాణం, మరో ఐదేళ్లు ఉచిత రేషన్, పైప్ లైన్ ద్వారా

మిగతా 2లో



# 24న విడుదల కానున్న తెలంగాణ ఇంటర్ ఫలితాలు

- ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్న అధికారులు
- గతేడాదితో పోల్చితే 15 రోజుల ముందుగానే ఫలితాలు

# వినోద్ కుమార్ గళం.. కరీంనగర్‌కు బలం : కెటిఆర్




కరీంనగర్: బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వినోద్ కుమార్ గళం కరీంనగర్‌కు బలం అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు తన అధికారిక ఎక్స్ హ్యాండిల్లో ఆయన ఒక పోస్టు పెట్టారు. బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన వినోద్ కుమార్‌కు భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో వినోద్‌కుమార్ చురుకైన పాత్ర పోషించారని కెటిఆర్ ఎక్స్ వేదికగా కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన నిక్కాన ఉద్యమకారుడు బోయినపల్లి వినోద్ కుమార్ అని

మిగతా 2లో

# కరీంనగర్ లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు లేరు: బండి సంజయ్

:కరీంనగర్:కరీంనగర్ లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు కూడా లేరని సిట్టింగ్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. కరీంనగర్ లో రూ.12 వేల కోట్లతో అభివృద్ధి చేశామని బండి సంజయ్ వెల్లడించారు. కరోనా సమయంలో ప్రజలకు బీజేపీ అనేక సేవలు అందించిందని తెలిపారు. ఆ సమయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు బయటికే రాలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ లాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులను మోసం చేస్తోందని మండిపడ్డారు. రైతు రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని అన్నారు. తమ కార్యకర్తలు రాముడి గుడి కోసం ప్రాణత్యాగం చేశారని బండి సంజయ్ పేర్కొన్నారు. తెలంగాణలో రామరాజ్యం రావాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. అలాగని, తాము రాముడి పేరు చెప్పుకుని రాజకీయాలు చేయడం లేదని స్పష్టం చేశారు. కానీ అవతలి



వాళ్లు మాత్రం రాముడి పేరు చెప్పగానే భయపడుతున్నారని వ్యంగ్యం ప్రదర్శించారు. "గతంలో బీఆర్ఎస్ వాళ్లు కేసులు పెట్టింది మాపైనే... జైలుకు వెళ్లింది మేమే. కానీ మీరు (ప్రజలు) ఓట్లు వేసింది మాత్రం కాంగ్రెస్ వాళ్లకు" అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

# టెక్ సిటీని ట్యాంకర్ సిటీగా మార్చారు.. బెంగళూరు నీటి కరువుపై ప్రధాని మోదీ

నా జీవితాన్ని మీకోసం, దేశం కోసమే అంకితం చేశా' అంటూ మోదీ కర్ణాటక ప్రజలకు హామీ ఇచ్చారు.: కాంగ్రెస్ 'పాపాలకు' ఆ పార్టీని దేశం శిక్షిస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం చెప్పారు. ఒకప్పుడు 400 సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్ ఇప్పుడు 300 సీట్లకు పోటీ చేయలేకపోతోందని మోడీ వ్యాఖ్యానించారు. రాజస్థాన్ జలోరె జిల్లాలో ఒక ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, 'తొలి విడత వోటింగ్‌లో సగం రాజస్థాన్ కాంగ్రెస్‌ను శిక్షించింది. 'దేశభక్తితో నిండిన రాజస్థాన్‌కు కాంగ్రెస్ పార్టీ భారత్‌ను సుదృఢం చేయజాలదని తెలుసు' అని అన్నారు. 2014 ముందునాటి పరిస్థితులు పునరావృతం కావాలని దేశం కోరుకోవడం లేదని మోడీ చెప్పారు.'ఆశ్రిత పక్షపాతం, అవినీతిచెదల వ్యాప్తి ద్వారా దేశాన్ని కాంగ్రెస్ దెబ్బ తీసింది. ఇప్పుడు దేశం కాంగ్రెస్‌పై ఆగ్రహంతో ఉంది. ఆ పాపాలకు పార్టీని దేశం శిక్షిస్తోంది' అని ఆయన అన్నారు.'తన ప్రస్తుత పరిస్థితికి కాంగ్రెస్ స్వీయ విమర్శ చేసుకోవలసి ఉంటుంది%ఱ% ఒకప్పుడు 400 సీట్లు గెలుచుకున్న పార్టీ ఇప్పుడు సొంతంగా 300 సీట్లకు పోటీ చేయలేకపోతోంది' అని మోడీ వ్యాఖ్యానించారు. బిజెపి అభ్యర్థి లుంబారామ్ చౌదరికి మద్దతుగా జలోరె జిల్లా భిన్మల్‌లో ఒక బహిరంగ సభలో మోడీ ప్రసంగించారు. చౌదరి కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ సిఎం అశోక్ గెహ్లాట్ కుమారుడు వైభవ్ గెహ్లాట్‌తో పోటీ పడుతున్నారు.జలోరె బిజెపికి కంచుకోటగా ఉంటున్నది. బిజెపి రెండు దశాబ్దాలుగా ఈ సీటును గెలుస్తున్నది. కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీని పరోక్షంగా మోడీ విమర్శిస్తూ, 'ఎన్నికల్లో గెలవలేనివారు బరిలో నుంచి తప్పుకుని' రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యురాలు అయ్యారని అన్నారు. సోనియా గాంధీ ఏకగ్రీవంగా పార్లమెంట్ ఎగువ సభకు ఎన్నికైన కొన్ని నెలల తరువాత మోడీ ఈ వ్యాఖ్య చేశారు. రాజ్యసభ సభ్యత్వానికి ముందు సోనియా గాంధీ రెండు దశాబ్దాల పాటు లోక్‌సభలో కాంగ్రెస్ కంచుకోట రాయబరేలికి ప్రాతినిధ్యం వహించిన విషయం విదితమే. ఆమె ఐదు సంవత్సరాల పాటు అమేథికి కూడా ప్రాతినిధ్యం వహించారు. ప్రధాని మోడీ మాట్లాడుతూ, కర్నాటకను పెట్టుబడుల వ్యతిరేక, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వ్యతిరేక, ప్రైవేట్ రంగ వ్యతిరేక, పన్ను చెల్లింపుదారు వ్యతిరేక, సంపద సృష్టి వ్యతిరేక రాష్ట్రంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చిదిద్దిందని విమర్శించారు. కానీ, మోడీ మాత్రం దేశాన్ని గ్రీన్ ఎనర్జీ హబ్‌గా, ఫార్మా హబ్‌గా, ఎలక్ట్రానిక్స్ హబ్‌గా, విద్యుత్ వాహనాల హబ్‌గా, ప్రపంచ సృజనాత్మక హబ్‌గా తీర్చిదిద్దాలని, తద్వారా భారత్‌ను ప్రపంచ ఆర్థిక కేంద్రంగా మార్చాలని కష్టపడుతున్నట్లు ఆయన తెలియజేశారు. దేశంలో ఇప్పటికే 5జిని అందుబాటులోకి తీసుకువచ్చామని, త్వరలోనే 6జి తీసుకువస్తామని ప్రధాని మోడీ హామీ ఇచ్చారు.ఇది మోడీ గ్యారంటీ అని ఆయన చెప్పారు. దేశానికి కృత్రిమ మేధ తీసుకువస్తామని మోడీ హామీ ఇస్తుంటే ప్రతిపక్షాల కూటమి మాత్రం మోడీని తొలగిస్తామని చెబుతోందని, చంద్రయాన్ ద్వారా ప్రపంచ దేశాల ముందు భారతీయులు గర్వించేలా మోడీ హామీ ఇస్తుంటే, ఇండియా కూటమి నేతలు మాత్రం మోడీని తొలగిస్తామని హామీ ఇస్తున్నారని ఆయన విమర్శించారు.

# 6 నెలల గర్భిణీని మంచానికి కట్టేసి నిప్పంటించిన భర్త

- పంజాబ్‌లో వెలుగుచూసిన దారుణ ఘటన
- తీవ్ర వాగ్వాదం.. క్షణికావేశంతో ఘోరానికి పాల్పడ్డ నిందితుడు
- మరో మూడు నెలల్లో కవలలకు జన్మనివ్వాల్సిన సమయంలో జరిగిన ఘోరం



పంజాబ్: పంజాబ్‌లో అత్యంత దారుణమైన ఘటన వెలుగుచూసింది. కవల పిల్లలకు జన్మనివ్వాల్సిన ఓ గర్భిణిని ఆమె భర్త మంచానికి కట్టేసి నిప్పు అంటించాడు. దీంతో విలవిల్లాడుతూ ఆమె అక్కడికక్కడ ప్రాణాలు కోల్పోయింది. అమృత్‌సర్ సిటీకి సమీపంలోని బుల్లెనంగల్ గ్రామంలో ఈ దారుణం శుక్రవారం జరిగింది. మృతురాలు పంకీ, భర్త సుఖ్‌దేవ్ మధ్య కొంతకాలంగా ఘర్షణలు జరుగుతున్నాయి. శుక్రవారం కూడా వీరిద్దరూ గొడవపడ్డారు. దీంతో సుఖ్‌దేశ్ క్షణికావేశంతో ఘోరానికి ఒడిగట్టాడు. పింకీ వయసు 23 సంవత్సరాలు అని, ఆమె ప్రస్తుతం 6 నెలల గర్భవతి అని పోలీసులు వెల్లడించారు. శుక్రవారం భార్యాభర్తల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగిందని, అనంతరం పింకీని మంచానికి కట్టేసి నిప్పంటించాడని వివరించారు.సుఖ్‌దేవ్, పింకీల మధ్య విభేదాలు ఉన్నాయని, పలు విషయాలపై గొడవ పడేవారని పోలీసు అధికారులు చెప్పారు. శుక్రవారం కూడా ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగిందని, దారుణానికి ఒడిగట్టి సుఖ్‌దేవ్ పరారయ్యాడని అధికారులు వివరించారు. శనివారం సాయంత్రం సుఖ్‌దేవ్‌ని అరెస్ట్ చేశామని, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు.

కాగా ఈ దారుణ ఘటనపై నివేదిక ఇవ్వాలని పంజాబ్ పోలీసులను జాతీయ మహిళా కమిషన్ కోరింది. ఈ ఘటనపై కమిషన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఊహించలేని క్రూరత్వం ఇదని అభివర్ణించింది. ఈ ఘటనపై మూడు రోజుల్లోగా నివేదిక అందజేయాలని పంజాబ్ డీజీపీకి జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రేఖ శర్మ లేఖ రాశారు. నేరస్థుడిని అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు జాతీయ మహిళ కమిషన్ 'ఎక్స్' వేదికగా వివరాలను వెల్లడించింది

# 24న విడుదల కానున్న తెలంగాణ ఇంటర్ ఫలితాలు

**-ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్న అధికారులు**

**-గతేడాదితో పోల్చితే 15 రోజుల ముందుగానే ఫలితాలు**

**-ఈ నెల 30 లేదా 1న పది ఫలితాల విడుదలకు విద్యాశాఖ సన్నాహాలు**

తెలంగాణ ఇంటర్ ఫలితాల విడుదల తేదీపై స్పష్టత వచ్చింది. ఈ బుధవారం (ఏప్రిల్ 24న) విడుదల చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలను ఉదయం 11 గంటలకు అధికారులు వెల్లడించనున్నారు. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 తేదీల మధ్య ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రభుత్వం నిర్వహించింది. రెండు సంవత్సరాలకు కలిపి 9,80,978 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. మార్చి 10 నుంచి ఈనెల 10 తేదీల మధ్య మూల్యాంకనాన్ని పూర్తి చేశారు.గతేడాదితో పోల్చితే ఈ సంవత్సరం 15 రోజుల ముందుగానే ఫలితాలు ప్రకటించబోతున్నారు. 2023లో మే 9న రిజల్ట్స్ వచ్చాయి. ఈసారి మార్కుల నమోదులో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అధికారులు పకడ్బంధీ చర్యలు తీసుకున్నారు. జవాబు పత్రాలను మూడు సార్లు పరిశీలించారు. కోడింగ్, డీకోడింగ్ ప్రక్రియలను జాగ్రత్తగా పూర్తిచేశారు.

**ఈ నెల 30న లేదా మే 1న పది ఫలితాలు..**

10వ తరగతి ఫలితాల విడుదలపై కూడా విద్యాశాఖ కసరత్తులు చేస్తోంది. ఈ నెల 30 లేదా మే 1న ఫలితాలు వెల్లడించాలని విద్యాశాఖ యోచిస్తోంది. ఇంటర్, పదో తరగతి పరీక్ష ఫలితాల విడుదలకు ఈసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో మంత్రులు కాకుండా విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఫలితాలను విడుదల చేయనున్నారు. కాగా పదో తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగాయి. 5,08,385 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. మూల్యాంకనం శనివారం పూర్తయింది. డీకోడింగ్ అనంతరం ఫలితాలు వెల్లడించానున్నారు.

# ఉచితాలపై కేంద్రం శ్వేతపత్రం విడుదల చేయాలి: ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి

- మోదీ సర్కారుకు ఆర్బీఐ మాజీ గవర్నర్ డిమాండ్
- ఉచిత హామీలకు అయ్యే ఖర్చుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచన
- ఈ విషయంలో రాజకీయ పార్టీలపై కొంత నియంత్రణ అవసరమని వ్యాఖ్య
- ఉచితాలకు పెట్టే డబ్బును మరింత ప్రయోజనకరంగా వాడొచ్చని వెల్లడి



ఢిల్లీ: ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత హామీలపై వివరణాత్మక చర్చ జరగాల్సి ఉందని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అభిప్రాయపడ్డారు. ఉచిత హామీల అమలుకు వెచ్చించే సొమ్మును మరింత ప్రయోజనకరంగా ఉపయోగించే అవకాశం ఉందని చెప్పారు. ఈ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం ఉచిత హామీలు, వాటి అమలు వల్ల ప్రభుత్వ ఖజానాపై పడిన భారం.. తదితర వివరాలతో ఓ శ్వేతపత్రం విడుదల చేయాలని కేంద్రాన్ని, ప్రధాని నరేంద్ర మోదీని డి సుబ్బారావు డిమాండ్ చేశారు.ఎన్నికలవేళ ఎడాపెడా ఉచిత హామీలు గుప్పించకుండా రాజకీయ పార్టీలపై కొంత నియంత్రణ పెట్టేందుకు ఓ వ్యవస్థ అవసరమని ఆర్బీఐ మాజీ గవర్నర్ పేర్కొన్నారు. ఈ విషయంలో సమాజంలో విస్తృతంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ లాంటి పేద దేశంలో సమాజంలోని అట్టడుగు వర్గాలకు ప్రభుత్వమే కొన్ని కనీస సౌకర్యాలను కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు.అధికారంలోకి రావడమే లక్ష్యంగా కొన్ని రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు ఓటర్లపై ఉచిత హామీలు గుమ్మరిస్తున్నాయని డి సుబ్బారావు ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పాటు చేశాక తామిచ్చిన ఉచిత హామీల అమలుకు అప్పులు చేస్తున్నాయని విమర్శించారు. ఇందుకోసం ఫిస్కల్ రెస్పాన్సిబిలిటి అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్ఎంబీ) పరిమితులను దాటేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోనైనా, రాష్ట్రంలోనైనా ప్రభుత్వాలకు ఆర్థిక క్రమశిక్షణ తప్పనిసరి అని ఆర్బీఐ మాజీ గవర్నర్ గుర్తుచేశారు. ఆర్థిక వృద్ధి రేటును ఏటా 7.6 శాతం కొనసాగించగలిగితే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని ఆయన చెప్పారు.అయితే, ఈ గ్రోత్ రేట్ ను కొనసాగించడం కష్టమని, ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, గ్లోబలైజేషన్, జియోపాలిటిక్స్ తదితర అవరోధాలను ఎదుర్కొంటూ గ్రోత్ రేట్ ను స్థిరంగా 7.6 శాతం వద్ద కొనసాగించడం చాలా కష్టమని చెబుతూ.. ప్రభుత్వాలు చిత్తశుద్ధితో, పట్టుదలగా ప్రయత్నిస్తే తప్ప సాధ్యం కాదని వివరించారు.

# బీజేపీది ప్రజల మేనిఫెస్టో- కిషన్‌రెడ్డి

ఇంటింటికీ వంట గ్యాస్, ముద్ర రుణాల పరిమితి రూ. 20 లక్షల వరకు పెంపు, ఎప్పటికప్పుడు పంటల మద్దతు ధర పెంపు వంటి ముఖ్యమైన హామీలు ఉన్నాయి.సమాజంలోని అట్టడుగున ఉన్న యువకులు, మహిళలు, పేదలు, రైతుల అభ్యున్నతికి పాటుపడుతామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు పంటల బీమా మరింత సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు భారతదేశాన్ని మిల్లెట్ హబ్ గా మర్చుతామని అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలోనే అతి పెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. నాణ్యమైన విద్య, అందరికీ ఆరోగ్యం, పేదలకు పక్కా ఇళ్లు గ్యారంటీతో పాటు మరో ఐదేళ్ల వరకు ఉచిత బియ్యం ఇచ్చే కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. పేపర్ లీకేజీ అరికట్టే విషయంలో కఠిన చట్టాలు తీసుకొచ్చామని, పోస్టాఫీసులను మినీ బ్యాంక్ లుగా మార్చేస్తున్నామని, భారత్ ను సర్వీస్ సెక్టార్ హబ్ గా విస్తరిస్తామని అన్నారు. మత్స్యకారులను అన్ని రకాలుగా ఆదుకుంటామని దేశ భవిష్యత్ కోసమే వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఆలోచన అన్నారుకేసీఆర్ పోయిండు.. ఆయన పని అయిపోయింది.. కేసీఆర్ ఇక రాడు అంటూ కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు%ౌ% ఆయన కుటుంబం తెలంగాణను దోచుకుంటే %ౌ% అలవికాని వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను నమ్మక ద్రోహం చేసిందన్నారు.. కేసీఆర్ బస్సు యాత్ర ఎందుకు చేస్తున్నారో కూడా తెలియదన్నారు. కేసీఆర్ పని అయిపోయిందని, కేసీఆర్ ఎన్ని యాత్రలు చేసిన కూడా ప్రజలు నమ్మరు.. ఓట్లు పడవని అన్నారు%ౌ% యూసుఫ్ గూడ కృష్ణానగర్ లో జైన్ మందిర్ ను నేడు ఆయన సందర్శించారు. అనంతరం మహావీర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్ గూడ, శ్రీనగర్ నగర్ డివిజన్, హైలైన్ కాలనీ నుంచి కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మోడీ లేని భారతదేశాన్ని ఊహించలేమన్నారు. దేశానికి ఎవరు ప్రధాని కావాలో.. ఏ పార్టీ అధికారంలో ఉండాలో నిర్ణయించే ఎన్నికలు ఇవి అని తెలిపారు. మోడీ నాయకత్వంలోనే మనం కొనసాగాలన్నారు. దేశంలోని అనేక సమస్యలను మోదీ పరిష్కరించారన్నారు.

**25న అమిత్ షా ప్రచారం..** కేంద్ర హెూం మంత్రి 25వ తేదీన అమిత్ షా తెలంగాణకు వస్తున్నారని తెలిపారు కిషన్ రెడ్డి. ఒక పార్లమెంట్ సెగ్మెంట్ లో ఆయన సభ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే విడదల వారిగా జాతీయ నేతల సభలు ఉంటాయని, ప్రచారంలో పాల్గొంటారని తెలిపారు. అలాగే మోదీ కూడా తెలంగాణలో ప్రచారంలో పాల్గొంటారని అన్నారు. సభల కంటే ఓటర్లను రీచ్ అయ్యేలా కార్యక్రమాలు చేస్తామన్నారు.

# వినోద్ కుమార్ గళం.. కరీంనగర్‌కు బలం : కెటిఆర్

పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముద్దుబిడ్డ వినోద్ కుమార్.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001లో ఏర్పాటైన టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరని పేర్కొన్నారు. 2004లో ఎంపీగా గెలిచిన తర్వాత పార్లమెంట్‌లో 32 పార్టీలు తెలంగాణకు అనుకూలంగా లేఖలు ఇవ్వడంలో వినోద్ కుమార్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.2014లో కరీంనగర్ ఎంపీగా గెలిచిన వినోద్ కుమార్ అనుక్షణం నియోజకవర్గ అభివృద్ధి కోసం.. తెలంగాణ రాష్ట్రం కోసం తన గళాన్ని బలంగా వినిపించారని చెప్పారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, హక్కుల కోసం అత్యధిక చర్చల్లో పాల్గొన్నారని, పార్లమెంట్‌లో 500 పైచిలుకు ప్రశ్నలు సంధించి.. దేశంలోనే అత్యధిక ప్రశ్నలు వేసిన ఎంపీల్లో రెండో స్థానంలో నిలిచారని తెలిపారు. కరీంనగర్ పట్టణం స్మార్ట్ సిటీ ప్రాజెక్టుకు ఎంపిక అవ్వడంలో, జాతీయ రహదారులు, రైల్వే లైన్ రావడంలో వినోద్‌కుమార్ కీలకపాత్ర పోషించారని అన్నారు. విద్యుత్, సాగునీరు, హైకోర్టు, 95 శాతం స్థానిక రిజర్వేషన్లు.. ఇలా తెలంగాణకు సంబంధించిన వివిధ అంశాలపై పార్లమెంట్‌లో, ఢిల్లీలో వినోద్ కుమార్ అలుపెరగని పోరాటం చేశారని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంటు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే వినోద్ కుమార్.. మన కరీంనగర్ అభివృద్ధి కోసం.. మన సమస్యల పరిష్కారం కోసం..బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా మరోసారి మన ముందుకు వస్తున్నారని చెప్పారు. కొన్నేళ్లుగా కలగానే మిగిలిపోయిన ట్రిపుల్ ఐటీ వంటి సంస్థలు కరీంనగర్‌కి రావాలంటే లోక్‌సభలో వినోద్ కుమార్ గొంతు వినిపించాలని అన్నారు. వినోద్ కుమార్ గళం.. కరీంనగర్‌కు బలం.. కారు గుర్తుకే ఓటేద్దాం.. వినోద్ కుమార్ గారిని గెలిపిద్దాం అని కెటిఆర్ ట్వీట్ చేశారు.

# మణిపూర్‌లో 11 కేంద్రాలలో రీపోలింగ్

**19న జరిగిన పోలింగ్ లో ఈవిఎంలు ధ్వంసం**

**దీంతో మొత్తం 11 కేంద్రాలలో పోలింగ్ రద్దు**

**రేపు పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయం**



మణిపూర్: లోక్‌సభ తొలిదశ ఎన్నికలు ఈ నెల 19న ముగిశాయి. ఇందులోభాగంగా ఇన్నర్ మణిపూర్ లోక్ సభ నియోజకవర్గంలోని 11 చోట్ల హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. పోలింగ్ కేంద్రాల్లోకి చొరబడిన దుండగులు కాల్పులు, బెదిరింపులు, ఈవీఎంల ధ్వంసం వంటి ఘటనలకు పాల్పడ్డారు.

దీంతో ఆ 11 పోలింగ్ కేంద్రాల్లో రేపు రీపోలింగ్ నిర్వహించాలని ఎన్నికల సంఘం ) నిర్ణయించింది. ఈమేరకు మణిపూర్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) ప్రకటించారు. తొలి దశ లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా 19న ఈ స్టేషన్లలో జరిగిన ఎన్నికలు శూన్యమని, లెక్కలోకి తీసుకోలేదని వెల్లడించారు. ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఈ రీపోలింగ్ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

# జాన్సన్ అండ్ జాన్సన్ బేబీ పౌడర్ తో క్యాన్సర్ వచ్చిందన్న బాధితురాలికి రూ. 375 కోట్ల పరిహారం!

**70:30 నిష్పత్తిలో కంపెనీలు పరిహారం చెల్లించాలని షికాగో కోర్టు ఆదేశం**

**తన క్యాన్సర్ కు ఆ కంపెనీ పౌడర్లే కారణమని కోర్టుకెక్కిన మహిళ**

**2020లో బాధితురాలి మృతి.. న్యాయ పోరాటం చేసిన ఆమె కుటుంబం**





అమెరికా దిగ్గజ కంపెనీలు జాన్సన్ అండ్ జాన్సన్, కెవెన్యూ ఇన్ కార్పొరేటెడ్ కు షికాగోలోని కోర్టు భారీ షాకిచ్చింది. ఆ కంపెనీల బేబీ పౌడర్లు వాడటం వల్ల క్యాన్సర్ బారిన పడి మృతిచెందిన ఓ మహిళ కుటుంబానికి ఏకంగా రూ. 375 కోట్ల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. దాదాపు పదేళ్లపాటు సాగిన కేసులో సుదీర్ఘ వాదనల తర్వాత ఈ మేరకు తీర్పు చెప్పింది.షికాగో కోర్టులో వాదనలు విన్న జడ్జీలు తెరీసా గార్షియా అనే మహిళ క్యాన్సర్ బారినపడి 2020లో మృతి చెందడానికి 70 శాతం బాధ్యత కెన్వ్యూదేనని తేల్చారు. అయితే మృతురాలి కుటుంబ సభ్యులు మాత్రం జే అండ్ జే, కెన్వ్యూ పూర్వ సంస్థ కూడా క్యాన్సర్ కలిగించే యాస్బెస్టోస్ ఉన్న టాల్కం బేబీ పౌడర్లను విక్రయించాయని ఆరోపించారు. ఇందుకు సంబంధించి వారు సమర్పించిన ఆధారాలను పరిశీలించిన కోర్టు.. ఆ మహిళ మరణానికి మిగిలిన 30 శాతం బాధ్యత జే అండ్ జేతోపాటు దాని అనుబంధ సంస్థ తీసుకోవాలని ఆదేశించింది.అంతకుముందు వాదనల సందర్భంగా జాన్సన్ అండ్ జాన్సన్ తమ టాల్కం ఆధారిత ఉత్పత్తులు క్యాన్సర్ కలిగించవని చెప్పుకొచ్చింది. తాము బేబీ పౌడర్ ను దాదాపు వందేళ్లుగా మార్కెటింగ్ చేశామని వివరించింది. అలాగే తాము ఆర్థికంగా దివాలా తీశామని కోర్టును తప్పుదోవ పట్టించేలా వ్యవహరించింది. అయితే జే అండ్ జే దివాలా వాదనను కోర్టు తోసిపుచ్చింది. కోర్టు తీర్పు పట్ల గార్షియా కుటుంబం హర్షం వ్యక్తం చేసింది. టాల్కం ఆధారిత పౌడర్ వల్ల క్యాన్సర్ సోకదన్న ఆ రెండు కంపెనీల మోసానికి కోర్టు తెరదించిందని వ్యాఖ్యానించింది. అయితే ట్రయల్ కోర్టు తీర్పుపై కెన్వ్యూ సంస్థ వెంటనే స్పందించలేదు. కానీ జే అండ్ జే సంస్థ స్పందిస్తూ ఈ తీర్పును తాము పై కోర్టులో సవాల్ చేస్తామని తెలిపింది. గతంలో ఈ తరహా కోర్టుకెక్కిన 17 కేసులకుగాను 16 కేసుల్లో తాము విజయం సాధించామని గుర్తుచేసింది. తాము విక్రయించిన టాల్కం పౌడర్ సురక్షితమేనని కోర్టులు గతంలో తేల్చాయని పేర్కొంది.

**నిలిచిన టాల్కం ఆధారిత పౌడర్ విక్రయాలు**

ప్రస్తుతం ఈ బేబీ పౌడర్ ను విక్రయిస్తున్న కెన్వ్యూ కు చెందిన అధికారులు తాము టాల్కం ఆధారిత పౌడర్ విక్రయాలను నిలిపేశామని తాజాగా వెల్లడించారు. మరోవైపు జే అండ్ జే సైతం గతంలో ఇదే తరహా ప్రకటన చేసింది. 2020కల్లా ఉత్తర అమెరికా మార్కెట్ల నుంచి టాల్కం ఆధారిత బేబీ పౌడర్లను ఉపసంహరిస్తామని.. 2023 డిసెంబర్ కల్లా ప్రపంచ మార్కెట్లన్నింటిలో టాల్కం బదులు మొక్కజొన్న గంజి కలిపిన పౌడర్లను విక్రయిస్తామని ప్రకటించింది.

# తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.



పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలి

-తోర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగలపెల్లి రామచంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్



**తొలి అక్షరం/తోర్రూర్ రూరల్,ఏప్రిల్21:**మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 24 న హన్మకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండలో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు.ఆదివారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ ముఖ్య నాయకుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి తో కలిసి సోమ రాజశేఖర్ మాట్లాడుతూ...రాష్ట్రంలో టీపిసిసి అధ్యక్షులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన 100రోజులలోనే ఇచ్చిన 6గ్యారంటీలలో 5గ్యారంటీ లను కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందన్నారు.కేంద్రంలో 10ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెట్టడం తప్పితే తెలంగాణ రాష్ట్రానికి వరంగల్ జిల్లాకు చేసింది శూన్యం అని అన్నారు.దేశంలో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపి రాహుల్ గాంధీని ప్రధాని చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దొంగరి శంకర్, కల్లూరి కుశాల్,బిజ్జాల అనిల్,ముద్దసాని సురేష్, మనోహర్, రాంబాబు,జలకం నవీన్,రమేష్,గుంజి నరసింహులు,పులా నాయక్,దేవుడు రమేష్, మహేశ్వరి,అనిత,రాణి పాల్గొన్నారు.

# ఉషాదేవి సేవలు మరువలేనివి

-ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్




**తొలి అక్షరం/నెల్లికుదురు,ఏప్రిల్21:** నాయిని ఉషాదేవి సేవలు మర్వలేనివని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్,డీసీసీ అధ్యక్షులు జెన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి,పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అన్నారు.నెల్లికుదురు మండలం నైనాల గ్రామంలో మాజీ సర్పంచ్ నాయిని శ్రీపాల్ రెడ్డి తల్లి నాయిని ఉష దేవి మరణించడంతో విషయం తెల్సుకున్న పోరిక బలరాం నాయక్ వారి భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు.అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వారితో పాటు సీపీఐ రాష్ట్ర నాయకులు విజయ సారథి రెడ్డి, మహబూబాబాద్ జిల్లా నాయకులు సత్యపాల్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ్ రెడ్డి,జిల్లా ఓబీసీ అధ్యక్షులు మేకల వీరన్న యాదవ్,మాజీ జడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,ఎంపీటీసి ఫోరం కన్వీనర్ పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్,కాసం లక్ష్మారెడ్డి, నాయకులు అశోక్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మాయలమారటి రేవంత్ సర్కార్

-మానుకోట అభివృద్ధికి హామీలివ్వని రేవంత్ రెడ్డి

-బిఆర్ఎస్ పార్లమెంటరీ అభ్యర్థి మాలోత్ కవిత



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఏప్రిల్21:** అరు గ్యారెంటీ ల పేరుతో మయా గారాడీలు చేసి అదికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ మార్పు కోసం కాంగ్రెస్ ను గెలిపించిన ప్రజలు ఆ ప్రభుత్వం పై భ్రమలు తొందర్లోనే పోవడంతో మళ్లీ మార్పు కోసం మన వైపు చూస్తున్నారని బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి, ఎంపీ మాలోత్ కవిత అన్నారు.ఆదివారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తల సన్నాహక సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు పరిపాటి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది.దీనికి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌లు హాజరయ్యారు. సమావేశంలో ఎంపీ కవిత మాట్లాడుతూ.. మహబూబాబాద్ ను అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ దే అని అన్నారు.ఎమ్మెల్యే శంకర్ నాయక్ తో పాటు మేమందరం నిధులు కేసీఆర్ అడిగి తీసుకువచ్చే వరమ్మన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం 2లక్షల రుణమాఫీ చేయలేదని, కల్యాణ లక్ష్మి లో తులం బంగారం ఇవ్వలేదన్నారు. సమర్థులైన నాయకులు కార్యకర్తలు ఉన్నారని వారి నమ్మకంతోనే మేం గ్రామాలకు వెళున్నామన్నారు. తాను ఈ నెల 23న నామినేషన్ వేస్తున్నానని అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. కెసిఆర్ రోడ్ షో నిర్వహణకు ప్లాన్ చేస్తున్నట్లు వెల్లడించారు. అంతకుముందు మాజీ మంత్రి సత్యవతి మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ లు మాట్లాడుతూ.. తొలిసారిగా మానుకోటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి ఒక్క హామీ కూడా ఇవ్వలేదన్నారు.ముఖ్యమంత్రిగా కేసీఆర్ వచ్చినప్పుడు మెడికల్ కాలేజ్ తో సహా అనేక హామీలు ఇచ్చి నెరవేర్చారన్నారు.ప్రస్తుత ఎమ్మెల్యే ఒక్క అభివృద్ధి పని కూడా ముఖ్యమంత్రిని అడగలేకపోయారని విమర్శించారు.అన్ని విధాలుగా మానుకోటను తానే అభివృద్ధి చేశామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ ఎర్రబెల్లి మాధవి,జడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ లు దేవేందర్ రావు,వెంకన్న,ఎంపిటిసి అనిల్ గౌడ్,నాయకులు యాసం రమేష్,బొజ్యా నాయక్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కదురు సాంబయ్య మనవరాలుని ఆశీర్వదించిన సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్21:**నెక్కొండ మండల కేంద్రంలో గల స్థానిక విద్యోదయ పాఠశాల యందు కదురు సాంబయ్య మనవరాలి సారి ఫంక్షన్ లో కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,ఒబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు,మూసిన శ్రీనివాస్,రావుల మహిపాల్ రెడ్డి,గుంటుపల్లి ప్రభాకర్,కొల్లి సుబ్బారెడ్డి,మెట్టు నరసింహారెడ్డి,ముప్వవెంకటేశ్వర్ రెడ్డి,వజ్రాల వెంకటరెడ్డి,ఈదునూరి ప్రభాకర్,కక్కెర్ల నాగయ్య,కక్కెర్ల శ్రీనివాస్,పేరాల ఉపేందర్ కదురు జగన్,డాక్టర్ కుడి కాల కుమారస్వామి,చల్ల నాగిరెడ్డి,జమ్ముల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్



**తొలి అక్షరం/దంతాలపల్లి,ఏప్రిల్21:**దంతాలపల్లి మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భట్టు నాయక్ కుమార్తె వివాహ వేడుకల్లో సతీ సమేతంగా పాల్గొన్న ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్,నూకల నరేష్ రెడ్డి, వివాహవేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించినారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు,మండల నాయకులు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు నిత్యావసరాలు పంపిణీ



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,ఏప్రిల్21:**గిరిధారి మిత్రమండలి అధ్యక్షులు బవిరి శెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వృద్ధులకు బియ్యం పంపిణీ నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ...వయోవృద్ధులను వికలాంగులను ఆదుకోవాల్సిందిగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు మొగిలి ప్రకాష్ రావు,సుబ్బలక్ష్మి,కొత్తపేట శివాలయం చైర్మన్ మొగిలి సతీష్ కుమార్,కార్యదర్శి పలకలూరు శివరావు,కోశాధికారి దిండు రాజశేఖర్,గిరిధారి మిత్రమండలి సభ్యులు జుజ్జూరు శివకుమార్,పబ్బిశెట్టి సంజీవరావు,గార్లపాటి రోశయ్య,పిఎస్ఆర్ గుప్తా, పలువురు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయం

-బీజేపీ అభ్యర్థిపార్లమెంట్ అభ్యర్థి సీతారం నాయక్ 3 లక్షలతో గెలుపు ఖాయం

-జిల్లా ఎస్సీ జనరల్ సెక్రెటరీ సంజయ్



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఏప్రిల్21:**కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయంమని బీజేపీ జిల్లా ఎస్సీ జనరల్ సెక్రెటరీ సంజయ్ అన్నారు.ఆదివారం నర్సింహులపేట పట్టణ కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..భారతీయ జనతా పార్టీ ఎంపీ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ ఎంపీ బరిలో ఉన్నారన్నారు.మోడీ 450 సీట్లతో మళ్లీ మూడోసారి మోడీ సర్కార్ని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.దేశం మోడీ వైపు చూస్తుందన్నారు.అదేవిధంగా యువత మోడీ కోసం ఈసారి అత్యధిక మెజారిటీతో అజ్మీర సీతారాం నాయక్ ని గెలిపించాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈసారి బీజేపీ పార్లమెంటు అభ్యర్థి సీతారాం నాయక్ మూడు లక్షల మెజార్టీతో గెలుపు ఖాయమని దారెల్లి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు.ఆయన వెంట బీజేపీ నాయకులు ఉన్నారు.

## ముదిరాజులు వెంకటరామ్ రెడ్డి గెలుపు కృషి చేయాలి

-రాష్ట్ర నాయకులు నాగేష్ ముదిరాజ్



**తొలి అక్షరం/పాపన్నపేట,ఏప్రిల్21:**బిఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెంకటరామిరెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు నాగేష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.ఆదివారం పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పేటలోని మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి స్వగృహంలో ముదిరాజ్ సంఘం సమావేశం ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ ముదిరాజ్ మాట్లాడుతూ... వెంకటరామిరెడ్డి కలెక్టర్ గా మెదక్ ఉమ్మడి జిల్లాలో ప్రజలకు ఎంతగానో సేవలందించారని కొనియాడారు. ఆయన ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తారని ఆయనను గెలిపించడం ముదిరాజుల కర్తవ్యం అని నగేష్ ముదిరాజ్ సూచించారు.ముదిరాజ్ లు ఈ ఎన్నికల్లో ఐకమత్యంగా పనిచేసి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు సొంగ దుర్గయ్య,సత్యనారాయణ,సర్పంచ్ లు కిష్టయ్య,ఆశయ్య,సుధాకర్,ఎంపీటీసీ సాయిలు, సిద్దిరాములు,మనోహర్,వివిధ గ్రామాల ముదిరాజ్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయండి

## -సంగని సూరయ్య



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్21:నెక్కొండ మండల కేంద్రంలో జరగబోయే విస్తృతస్థాయి సమావేశం లో భాగంగా నెలలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థిని గెలిపించుకోవడం కోసం బిఆర్ఎస్ పార్టీ ఎంపీపీ, జడ్పిటిసి,ఎంపీటీసీలు,సొసైటీ చైర్మన్ లు,మాజీ సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,మాజీ వార్డు సభ్యులు,సొసైటీ డైరెక్టర్ లు,భారత రాష్ట్ర సమితి గ్రామ కమిటీలు పార్టీ అనుబంధ సంఘాలు, జరగనున్న సమావేశానికి పెద్ద ఎత్తున హాజరు కావాలని భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు ఎంపీటీసీ సంగని సూరయ్య తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్,నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి,భారత రాష్ట్ర సమితి మానుకోట అభ్యర్థి మాలోత్ కవిత పాల్గొంటారని, ఈ ఎన్నికల్లో విజయం సాధించుటకు చేయాల్సిన, అనుసరించాల్సిన, వ్యూహాలను పార్టీ శ్రేణులకు వారు దిశా నిర్దేశం చేయనున్నారని ఆయన తెలిపారు.ఈ సన్నాహక సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు నెక్కొండ మండల కేంద్రంలోని మహేశ్వరి గార్డెన్ లో నిర్వహిస్తున్నమని కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# అకాల వర్షంతో తడిసి ముద్దయిన మక్కలు

తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్21:తిరుమలాయపాలెం మండల పరిధిలో ఎర్రగడ్డ గోపాలపురం గ్రామాలలో అకాలవర్షం రైతుల్ని మరోసారి ముంచింది.ఆరుగాలం శ్రమించి పండించిన పంట వానకు నేలపాలైంది.కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కళ్లముందే తడిసిముద్దవుతుంటే ఏం చేయాలో తెలియక అన్నదాతలు తల్లడిల్లిపోయారు.రైతులు ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పంటలు సాగుచేసి పండించిన ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది. ధాన్యంపై కప్పిన టార్పాలిన్ కవర్లు ఎగిరి పోవడం, తర్వాత కురిసిన వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. అకాల వర్షంతో అన్నదాత అతలాకుతలం కాగా, రైతుల కళ్ళల్లో దైన్యం కనిపిస్తుంది.మండల పరిధిలోని ఎర్రగడ్డ,గోపాలపురం గ్రామాల్లో ఈ క్రమంలో



సాయంత్రం వీచిన గాలి దుమారానికి,భారీ వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది.దీంతో రైతులు గత్యంతరం లేక ధాన్యం సంచుల చుట్టూ నీరు జాలు వారకుండా మ ట్టితో కట్టలు కట్టి,నీటిని ఎత్తి పారబోశారు.చేతికి వచ్చిన పంట అంతా నష్టపోయాం.అప్పుల సమస్య ఎక్కువైంది.సమస్యలు పెరిగిపోయాయి.ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలని బాధిత రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మురళి నాయక్ మాట్లాడే ముందు ఆలోచించుకో

తొలి అక్షరం/కురవి,ఏప్రిల్21:మురళి నాయక్ మాట్లాడే ముందు ఆలోచించుకోవలని మాజీ మంత్రి,ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో మాజీ మంత్రి,ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...డా.మురళి నాయక్ మీద విరుచుకపడ్డారు.ఆరోపణలు చేస్తే అర్థం పర్థం ఉండే విధంగా మాట్లాడాలన్నారు.కాంగ్రెస్ నాయకులంతా స్టేజి దగ్గర ఉంటే ముఖ్యమంత్రి బస్సు డ్రైవర్ తో సమీక్ష జరిపాడా అని ఎద్దేవా చేశారు. సభకు ప్రజలను తీసుకొచ్చే సత్తా లేదు కానీ అభివృద్ధి నిధులను ముఖ్యమంత్రిని అడిగే సత్తా మీకు లేదని ఆరోపించారు.సత్యవతి రాథోడ్ చెప్పులు ఎప్పుడు వేసుకుంటే మీకేంటి అని ప్రజలు మీ మీద చెప్పులు విసిరేయకుండా చూసుకోండని ఆమె అన్నారు.తన చరిత్ర తెలుసుకొని మాట్లాడలని ఆమె అన్నారు. ఎలాంటి అవినీతి ఆరోపణలు లేని రాజకీయ నాయకురాలుగా ఎదిగినందుకు నన్ను ప్రజలు ఆ స్థానంలో నిలబెట్టారని గుర్తు చేశారు.ఓడిపోతామని భయంతో ఏవేవో మాటలు మాట్లాడుతూ మతిభ్రమించినట్లుగా మాట్లాడుతున్నారని ఆయనపై ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్



విరుచుకబడ్డారు.ఇకనైనా మాట్లాడే ముందు జాగ్రత్తగా మాట్లాడాలని ఆమె కోరారు.మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి ఈనెల 23న మాలోత్ కవిత నామినేషన్ వేస్తున్నారు. నామినేషన్ ప్రక్రియకు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అయిలి నరహరి,బాదె నాగన్న,బోడ శీను,కల్లెపు శ్రీనివాస్‌గౌడ్,కల్లెపునాగరాజు పాల్గొన్నారు.

# బీజేపీ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

**-కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయం**

**-ప్రజల చూపు దేశ ప్రధాని నరేంద్ర మోదీ వైపు**

**-బీజేపీ మరిపెడ మండల ఓబీసీ అధ్యక్షులు పులి శ్రీను.**



తొలి అక్షరం/మానుకోట,ఏప్రిల్21: కేంద్ర ప్రభుత్వ పథకాలు మౌలిక వసతుల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో పది ఏళ్లలో లక్ష కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్రానికి పంపిణీ చేసి తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం అయిందని బీజేపీ మరిపెడ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు పులి శ్రీను అన్నారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని 221,223,227 వార్డుల్లో బీజేపీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సీతారాం నాయక్ గెలుపు కోసం ఇంటింట తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.500 ఏండ్ల హిందువుల కల సహకారం చేసి అయోధ్య రామ జన్మభూమిలో భవ్యమైన భాలరామ మందిరం నిర్మించారన్నారు. భారతదేశాన్ని కుల మతాలకు అతీతంగా అభివృద్ధి పరిచి పేదలకు,రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన దేశ్ క నేత పీఎం నరేంద్ర మోడీ అని అన్నారు.మూడవసారి కేంద్రంలో హ్యాట్రిక్ విజయంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.దేశం అభివృద్ధి చెందాలంటే దేశానికి సమర్థులైన నాయకున్ని ఎన్నుకోవడంలో అభివృద్ధి యధా విధిగా కొనసాగాలంటే ఓటు ద్వారా మనము కూడా దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కలిగి ఉండాలన్నారు. ప్రపంచ దేశాలు కరోనా మహమ్మారితో లక్షల్లో ప్రాణాలు పోతున్న సమయంలో,దేశ మన దేశంలో కరోనా వాక్సిన్ నీ దేశ ప్రజలకు అందించి దేశాన్ని కరోనా మహమ్మారి పట్టిపీడిస్తున్నప్పుడు కరోనాను అత్యంత సామర్థంగా ఎదుర్కొన్న దేశంగా భారతీయులందరికీ ఉచిత వ్యాక్సిన్ పంపిణీ చేసి ప్రజల ప్రాణాలను కాపాడారనీ అన్నారు.ములుగులో సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం,కాజీపేటలో రైల్వే మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్,కృష్ణానది జలాల పంపిణీలో తెలంగాణకు న్యాయమైన వాటా కోసం ట్రిబ్యునల్ ఏర్పాటు,పసుపు బోర్డు ప్రకటనతో నెరవేరిన రాష్ట్ర రైతుల చిరకాల స్వప్నం ఇలా చెప్పుకుంటూ పోతే కేంద్ర ప్రభుత్వ పథకాలు ఎన్నో తెలంగాణ రాష్ట్రానికి అందజేశారన్నారు.కావున ఓటర్లు ఆలోచించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమానికి జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్వాయి భాస్కర్,వార్డ్ అధ్యక్షులు సాగర్,వార్డు అధ్యక్షురాలు నసీమ,లావణ్య ఇంకా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శారీరక మానసిక ఆరోగ్యం కోసం క్రీడల పోటీలు అవసరం





తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,ఏప్రిల్21:శారీరక మానసిక ఆరోగ్యం కోసం క్రీడల పోటీలు అవసరం అని కొండాపూర్ కెనరా బ్యాంకు మేనేజర్ ఆర్.వెంకటేష్,తొర్రూర్ యూనియన్ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ వి.అనిల్ కుమార్ అన్నారు.గత మూడు రోజులుగా జరుగుతున్న రాయపర్తి మండల స్థాయి కబడ్డీ పోటీల్లో రాయపర్తి మండలం సూర్య తండా గ్రామ జట్టు విజేతగా నిలిచింది.12 టీమ్స్ పాల్గొన్న ఈ పోటీల్లో ప్రథమ బహుమతి విజేతకి రూ.10016 నగదు బహుమతి,షీల్డ్ ద్వితీయ బహుమతి రూ.5016నగదు షీల్డ్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొండాపూర్ కెనరా బ్యాంకు మేనేజర్ ఆర్.వెంకటేష్,తొర్రూర్ యూనియన్ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ వి.అనిల్ కుమార్ పాల్గొన్నారు.
రాయపర్తి మండలం చక్రు తండా గ్రామానికి చెందిన పోలీస్ ఉద్యోగి అయినటువంటి గుగులోతు కృష్ణకాంత్ మరణానంతరం అతని జ్ఞాపకార్థం నాయక్ యూత్ అసోసియేషన్ తరపున గుగులోతు ప్రవీణ్, ₹యూత్ సభ్యులందరూ కలిసి ఈ పోటీలని నిర్వహించారు.

# సర్వీస్ లెజెండరి అవార్డు గ్రహీత డా.ఆలూరి విల్సన్

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,ఏప్రిల్21:రవీంద్ర భారతి లో ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రోధి నామ సంవత్సర ఉగాది సందర్భంగా సంఘం సేవకులు డా.ఆలూరి విల్సన్ కు సర్వీస్ లెజెండరి అవార్డు ను ఈసీ మెంబర్, సినీ నటులు చింతకుంట రామ్ మానిక్ తేజ,సిటీ సివిల్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ డా పి.వి.పి అంజనీ కుమారి,విద్యాశాఖ జాయింట్ డైరెక్టట్ డా.పాలడుగు సరోజినీ దేవి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎయిర్ ఘన్ అసోసియేషన్ కార్యదర్శి



డా.భువనేశ్వరి,ప్రముఖ కవివి.ఎస్.ఆర్.ఎస్ సోమయాజులు,సంఘం సేవకులు దుబ్బ రూప అశోక్,మారేపల్లి నాగరాణి సంస్థ అధ్యక్షురాలు డా.ఎన్. ఇందిర పాల్గొన్నారు.

# బి ఫామ్ అందుకున్న మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జాటోతు రఘువర్మ నాయక్




తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్21:నెక్కొండ మండల కేంద్రంలోని ముదిగొండ గ్రామానికి చెందిన జాటోత్ రఘువర్మ నాయక్ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా ఇటీవలే ఆధార్ పార్టీ తరపున అభ్యర్థి గా నామినేషన్ వేయడం జరిగింది.ఇందుకు సంబంధించిన ఆధార్ పార్టీ అధ్యక్షుడు డా.శేషగిరి రావు గౌడ్ చేతుల మీదుగా బిఫామ్ ను అందుకోవడం జరిగింది.అదేవిధంగా ఎన్నికల కమిషన్ రఘువర్మ నాయక్ కి చపాతి రోలర్ గుర్తును కేటాయించడం జరిగింది.

# సారీ ఫంక్షన్ కి హాజరైన టిపిసిఎస్ చైర్మన్ మారం రాము



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్21:నెక్కొండ మండల కేంద్రంలోని చిన్న కొర్పోల్ గ్రామానికి చెందిన సమ్మెట మంజుల శ్రీనివాస్ దంపతుల పుత్రిక సమ్మెట దీక్షిత సారి ఫంక్షన్ కి నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్లు సౌరపు శ్రీనివాస్, లావుడ్య యాకూబ్,తేజావత్ గోపి,మొడెం సురేష్, పబ్బతి సుధాకర్,కొయ్యడి శ్రీకాంత్,కున్సోత్ సిద్ధార్థ్ నాయక్,బండారు శ్రవణ్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



తొలి అక్షరం/పర్వతగిరి,ఏప్రిల్21:పర్వతగిరి మండలం చింతనెక్కొండ గ్రామానికీ చెందిన వంగ సాయిలు కుమార్తె కవిత,రఘునందన్ వివాహ మహోత్సవంలో వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమంలో గౌరవ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు,మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్, నాయక్,ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు బానోత్ భాస్కర్ నాయక్,ఓరుగంటి శ్రీనివాస్,గురవార్ రావు,పల్లెపాటి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి




తొలి అక్షరం/చెన్నారవుపేట(నర్సంపేట),ఏప్రిల్21:నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బీరం నాగిరెడ్డి కుమారుడు సందీప్ రెడ్డి-అంజలి రెడ్డిల వివాహా వేడుకకు హాజరై నూతన వధూవరులను మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర డైరెక్టర్,పట్టణ పార్టీ భాద్యులు,కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు, బిఆర్ఎస్ పార్టీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో ఉగాది అవార్డులు అందజేత




తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,ఏప్రిల్21:రవీంద్ర భారతి లో ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రోధి నామ సంవత్సర ఉగాది అవార్డ్ ను హైకోర్ట్ అడ్వకేట్ డా.శుభ ప్రధ పుల్లా,యువ గాయని కుమారి శుతి షారోన్ కు సామాజిక సేవలో ఉగాది అవార్డు ను సంస్థ అధ్యక్షురాలు డా.ఎన్. ఇందిర,విద్యా శాఖ జాయింట్ డైరెక్టట్ డా.పాలడుగు సరోజినీ దేవి హ్యుమన్ రైట్స్ సభ్యులు బర్ల సుజాత సంస్థ ప్రధాన కార్యదర్శి డా. ఆలూరి విల్సన్ ల చేతుల మీదగా అందజేశారు.

# ఎన్నికల ప్రాంగణంలో తెలుగు రాష్ట్రాల తీరు




భారత రాజకీయాల్లో అతి కీలకమైన ఎన్నికల పోరాటం ప్రారంభమైంది. 102 నియోజకవర్గాల్లో ఓటర్లు తీర్పునిచ్చేశారు కూడా. అతి చిన్నదైన లక్షద్వీప్‌లో 82 శాతం అత్యధిక ఓటింగు నమోదైంది. ఇండియా, ఎన్‌డిఎల మధ్య హెూరాహెూరీ పోరాటం జరిగే బీహార్‌లో బాగా తక్కువగా 48.8 శాతం, తమిళనాడులో 69.4 శాతం పోలింగు జరిగింది. తీవ్రమైన ఎండల మధ్య కూడా ఓటర్లు ఎంతో ఆసక్తి చూపించారని ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెల్పింది. మొత్తం పది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పోలింగ్ ఘట్టం ముగిసింది. తెలుగు రాష్ట్రాలతో సహా ఇంకా పోలింగ్ జరగాల్సి వుండగా నామినేషన్ల ఘట్టం ప్రారంభమైంది. వైసిపి, ఎన్‌డిఎ, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, కాంగ్రెస్, బిఆర్‌ఎస్ తదితర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు కూడా. ఎ.పి ముఖ్యమంత్రి జగన్‌పై రాయి దాడి ఘటనతో రెండు ప్రధాన పార్టీల వేడెక్కిన వాగ్వాదాలు, వివేకానందరెడ్డి హత్య ఆరోపణల చర్చపై కడప కోర్టు ఆంక్షలు, సి.ఎం రేవంత్, కెసిఆర్ ఆరోపణలు వీటి మధ్యనే ప్రజలు తీర్పునకు సిద్ధమవుతున్నారు. నామినేషన్ల తర్వాతా ఎన్‌డిఎ కూటమిలో అభ్యర్థుల మార్పులు, చేర్పులు సాగుతున్నాయి. వైసిపి విషయంలో బయటికి పైకి పెద్దగా కనిపించకపోయినా అసంతృప్త నేతలు అటూ ఇటూ మారడం నిరంతర ప్రక్రియగా తయారైంది. మౌలిక విధానాలు సమస్యల విషయంలో నిబద్ధత కంటే తమ అవకాశాలు, టికెట్లను బట్టి ఆయా నేతలు మారుతున్నారు గనక నామినేషన్ల ఉపసంహరణ దాకా ఈ ప్రహసనం సాగుతూనే వుంటుంది.

ఎ.పి లో టిడిపి, జనసేన, వైసిపి మూడూ బిజెపికి ప్రధాని మోడీకి లోబడిపోయిన పార్టీలే కాగా తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి మధ్య పోటీ జరుగుతోంది. బిఆర్‌ఎస్ నాయకులు చాలామంది కాంగ్రెస్‌లో చేరి అభ్యర్థులుగా వుండగా బిజెపిలోనూ కొందరు చేరారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది మేమేనని రెండేళ్ల కిందటే హడావుడి చేసి సీట్లు మాత్రం పెంచుకున్న బిజెపి ఇప్పుడు కూడా తమకు అత్యధిక స్థానాలు వస్తాయని చెప్పుకుంటున్నది. సి.ఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ స్టార్ క్యాంపైనర్ హెూదాలో పర్యటిస్తూ ప్రధానంగా బిఆర్‌ఎస్‌కి సవాళ్లు విసురుతూ బిజెపిని కూడా విమర్శిస్తున్నారు. విచిత్రంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల తర్వాత రేవంత్‌రెడ్డి బిజెపిలో చేరతారని విడ్డూరపు ఆరోపణ వినిపిస్తున్నారు. ఈ ప్రభుత్వం వుండబోదని జోస్యం చెప్పడంలో మాత్రం బిజెపి, బిఆర్‌ఎస్ ఒకటిగానే వ్యవహరిస్తున్నాయి. తాను తలుపులు తీస్తే బిఆర్‌ఎస్ ఖాళీ అవుతుందని రేవంత్‌రెడ్డి హెచ్చరిస్తున్నారు. ఎ.పి లో కాంగ్రెస్ సిపిఎం, సిపిఐ ఒక అవగాహనకు వచ్చి అభ్యర్థులను నిలబెట్టాయి. కాని తెలంగాణలో అటువంటి స్థితి ఏర్పడలేదు. స్థానికంగా మాత్రం కొన్ని చోట్ల వారి ఆహ్వానంపై కమ్యూనిస్టులు కూడా ఎన్నికల సభల్లో పాల్గొంటున్నారు. రెండు చోట్లా ఒకేరోజు పోలింగ్ గనక సమన్వయం కోసం అధికారులు కొన్ని ఏర్పాట్లు చేసినట్లు కనిపిస్తుంది. ఎందుకంటే తెలంగాణలో మరీ ముఖ్యంగా హైదరాబాద్‌లో వున్న ఎ.పి ఓటర్లనూ తెలుగు ఓటర్లనూ కూడా ఈ ఎన్నికల్లో ఉపయోగించే వ్యూహాలపై టిడిపి, వైసిపిల మధ్య ఆరోపణల యుద్ధం జరిగిన నేపథ్యంలో, జిహెచ్‌ఎంసి ప్రాంతంలో బిఆర్‌ఎస్ అత్యధిక స్థానాలు తెచ్చుకున్న రీత్యా ఈ ఏర్పాటు ప్రాధాన్యత సంతరించుకుంటుంది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ కోయంబత్తూరు వెళ్లి బిజెపి అభ్యర్థి అన్నామలై తరపున ప్రచారం చేశారు గాని తెలంగాణలో వారు ఒక వైఖరి తీసుకోలేదు. అలాగే జనసేన, బిఆర్‌ఎస్‌కూ వైసిపికి సత్సంబంధాలు వుండటంతో ముఖ్యమంత్రి జగన్%ొ%కాలుకు గాయమైన కెసిఆర్‌ను పరామర్శించి వెళ్లారు గానీ తనకు అభినందనలు తెల్పలేదని రేవంత్ రెడ్డి బహిరంగంగానే వ్యాఖ్యానించారు. ఎ.పి లో ఏం జరుగుతుందనే దానిపై తాము మాట్లాడబోమని కెటిఆర్, హరీశ్‌రావు వంటి వారు ప్రతిస్పందించారు. రెండు రాష్ట్రాల్లో రాజకీయ పరిస్థితిలో తేడాలు, పోలికల తీరిది.

**సమస్యలు వదలి ఉద్రిక్తతలతో..**

విభజన తర్వాత మూడోసారి ఎన్నికలు జరుగుతున్న ఎ.పి లో ఎవరు అధికారంలోకి వస్తారనే దానిపైనే ఇప్పుడు అందరి దృష్టి కేంద్రీకృతమైంది. ఎన్నికల సర్వేలు రకరకాలుగా వస్తుంటే ఎవరివైపు వస్తే వారు మురిసిపోతూ మిగిలినవి పెయిడ్ సర్వేలని ఈసడిస్తున్నారు. దేశ వ్యాపితంగా బిజెపి అనుకూల సర్వేలు గుప్పిస్తున్న బడా మీడియా ఇక్కడ మాత్రం రెండు రకాలుగా వ్యవహరిస్తున్నది. తెలుగు మీడియా ఎలాగూ రెండుగా విడిపోయి చాలా కాలమైంది. అందుకే ఏ సందర్భమైనా ఏ సమస్య అయినా వారు ఒకలా వీరు ఒకలా ఇస్తారనేది ప్రజలకు అర్థమైపోయింది. వాస్తవానికి ప్రజాశక్తి, విశాలాంధ్ర వంటివి మాత్రమే తమ పరిధిలో అవకాశం మేరకు ఇరుపక్షాల సమాచారం విశ్వసనీయంగా ఇస్తున్నాయి. రెండు పాలక పార్టీల యుద్ధంలో బూతులు, రాళ్ల చుట్టూ తిరగడమే సరిపోతుందని సిపిఎం కార్యదర్శి శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్య సరైందే. ఈ క్రమంలో రాష్ట్ర దీర్ఘకాలిక ప్రయోజనాలు, కేంద్రం వివక్ష, నిర్లక్ష్యం వంటి వాటి ఊసే లేకుండా పోయింది. ఇరు శిబిరాలూ మోడీకి అనుకూలమే గనక తమను తాము తిట్టుకోవడానికే పరిమితమవుతున్నారు. సిపిఎం ఇరు శిబిరాలకు అనేక ప్రశ్నలు సంధించినా ఎవరూ స్పందించిన పాపాన పోలేదు. ఇరు పక్షాలూ ఇంతవరకూ ఎన్నికల ప్రణాళికలు కూడా విడుదల చేసింది లేదు. మోడీ సమర్థవంతమైన నాయకత్వంలో ఎన్నికలకు వెళుతున్నామని చెప్పిన ఎ.పిలో ఎన్‌డిఎ ఉమ్మడి ప్రణాళిక ఇచ్చే అవకాశం వుండదేమో. ఎందుకంటే అప్పుడు ప్రత్యేక హెూదా, పోలవరం, రాజధాని, విభజన సమస్యలు, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వంటి అంశాలపై హామీలివ్వాలి. పదేళ్లు పూర్తవుతున్నాయి గనక ఆ హామీలకు కాలం చెల్లిపోతుందనే భయాందోళనలూ వున్నాయి. ఇన్నేళ్లలో వాటిని ఘోరంగా ఉపేక్షించిన కేంద్ర బిజెపి ఇప్పుడు స్పందిస్తుందనే ఆశ ఏ కోశానా లేదు. ప్రజల్లో దానికి ఆదరణా లేదు. తమకు ఉమ్మడి ప్రణాళిక ఇచ్చే ఆలోచన లేదని బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి ఇప్పటికే ప్రకటించేశారు కూడా. 'ఇద్దరం కలసి ప్రణాళిక' అన్న జనసేన, టిడిపి కూడా ఆరు గ్యారంటీలతో ఆగిపోయాయి. ఇక ముఖ్యమంత్రి రూ.270 వేల కోట్ల పథకాల నగదు బదిలీ గురించే ప్రచారం చేసుకుంటున్నారు. దీర్ఘకాల పథకాలు, అయిదేళ్లలో అమలు కాని హామీలు, ప్రాజెక్టుల వంటి వాటిపై మాట్లాడ్డం లేదు. సంక్షేమ పథకాలు మంచివైనా ఉపాధి, ఉత్పత్తి పెంపు వంటి వాటిపై స్పందనే లేదు. దీనిపై ప్రజల్లో ప్రశ్నలు రావడంతో తామే ఎక్కువ పెట్టుబడులు తెచ్చామని ఈ మధ్య ప్రచారం ఎత్తుకున్నారు. పేదలకు సంక్షేమ పథకాల గురించే చెబుతూ అదానీ వంటి వారికి అపారమైన అవకాశాలు, వనరులు కట్టబెట్టిన సంగతి కప్పిపుచ్చుతున్నారు. ముగ్గురి మధ్య పోలవరం ప్రాజెక్టును ప్రతిష్టంభనలో పడేశారు. ప్రాణప్రదమైన విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ పైన కూడా గట్టి వైఖరి లేదు. ఈ సమయంలోనే దాని పీక నులిమేందుకు కుట్రలు జరుగుతుంటే మూడు పార్టీలూ పెదవి మెదపలేదు. గెలిస్తే విశాఖ పాలనా రాజధానిగా అక్కడే ప్రమాణ స్వీకారం చేస్తానంటూ అర్థంతరంగా ఆగిపోయిన అమరావతి భవిష్యత్తు ఊసెత్తడం లేదు. రాష్ట్రం అప్పుల భారం ఆందోళన కలిగిస్తుంటే వైసిపి మాట్లాడదు. కోటిన్నర కోట్ల అప్పులు చేసిన కేంద్రం గొప్పదైనట్టు ఎన్‌డిఎ కబుర్లు చెబుతుంది. వ్యవసాయం, ఉపాధి హామీ, వృత్తిదారుల మనుగడ, పట్టణాల సదుపాయాలు వంటి అనేక సమస్యలు చర్చకు నోచుకోలేదు. ఇరువైపులా వున్న మీడియా అంతకు మించి సోషల్ మీడియా నిరర్థక వివాదాలను, పాక్షిక కోణాలను భూతద్దంలో చూపుతూ ఎజెండానే పక్కదోవ పట్టిస్తున్నది. బాధ్యత గల సీనియర్ నాయకులు, అధికార హెూదాల్లో వున్నవారు కూడా సంయమనం చూపకపోగా ఈ ధోరణులనే ఎగదోస్తూ వస్తున్నారు. ఎ.పి లో పరాకాష్టకు చేరిన ఈ తిట్ల పురాణం తెలంగాణలోనూ కొనసాగుతున్నది. విధానపరమైన విశాల జనరాశులకు సంబంధించిన విస్తృత అంశాలు తెర మరుగైపోతున్నాయి. ఇక లౌకికతత్వం, సమాఖ్యతత్వం, రాష్ట్రాల హక్కులు, సామాజిక న్యాయం వంటివి ప్రస్తావనకే రావడం లేదు. సోషల్ జస్టిస్‌కు భిన్నంగా ఒకప్పుడు బిజెపి సిద్ధాంతకర్త గోవిందాచార్య తీసుకొచ్చిన సోషల్ ఇంజనీరింగ్ ఇప్పుడు పాలక పార్టీల మంత్రజపమైంది. విచిత్రంగా మంద కృష్ణ మాదిగ వంటి వారు వర్ణ వ్యవస్థ సమర్థించే సంఘపరివార్ ప్రధాని దళితోద్ధారకుడని భజన చేస్తున్నారు. ఎ.పి రాజకీయ రంగం ఎప్పటి కంటే ఎక్కువగా కులాల కుంపట్లు చూస్తున్నది. అంతర్వేది నుంచి రామతీర్థం దాకా బిజెపి ఎ.పి లో రగిలించాలని చూసిన మత రాజకీయాలు ప్రజలు ఆదరించకపోవడం మాత్రం స్వాగతించదగింది. అదే హైదరాబాద్‌లో అసదుద్దీన్ ఒవైసీ, బిజెపి కార్పొరేట్ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత పోటీలో సంఘ పరివార్ మతతత్వ పైత్యం గుమ్మరిస్తూంటే మజ్లిస్ తన తరహా ఆరోపణలు చేస్తున్నది. నిజానికి సికింద్రాబాద్‌లోనూ కిషన్‌రెడ్డిపై అసంతృప్తి పెరిగిందనే మాట వినిపిస్తోంది.

అభ్యర్థుల ఎంపిక దశలోనే వైసిపి ముందే మల్లగుల్లాలుపడి దాదాపు సగం మందిని రకరకాలుగా మార్చింది. ఇక బిజెపి వెంటబడి మరీ నేరుగా పొత్తు పెట్టుకున్న టిడిపి, జనసేన సీట్ల పంచాయితీ ఇప్పటికీ ఒక కొలిక్కి రాలేదు. 'వైనాట్ 175' అని జగన్ ప్రచారం, 165 వస్తాయని చంద్రబాబు అతిశయాల మధ్య ఇరుపక్షాలు కూడా వాస్తవంలో 110-120కి అటూ ఇటుగా తెచ్చుకుంటే పదివేలని పాచికలేస్తున్నాయి. తెలంగాణలోనైతే పది స్థానాలకు పైగా తెచ్చుకుంటేనే రేవంత్ సర్కారు స్థిరపడుతుందనే భావన వుంది. 129 స్థానాలున్న దక్షిణ భారతంలో గతంలో 25 మాత్రమే తెచ్చుకున్న బిజెపి ఇప్పుడు వాటిని కూడా నిలబెట్టుకునే అవకాశం లేదనేది స్పష్టం. క్షేత్ర స్థాయిలో ప్రచారంలో పాల్గొంటున్న ప్రజలను కలుసుకుంటున్న సీనియర్ నాయకులు, పరిశీలకులకు కొన్ని అంచనాలు స్థూలంగా వున్నా వాటిని ఎన్నికల ముందు వెల్లడించడం లేదు. ఎవరి సర్వేలు ఎవరూ నమ్మే పరిస్థితి దేశంలో లేదని రాజ్‌దీప్ సర్దేశాయి సూటిగానే చెప్పేశారు. కనుక ప్రజల సమస్యలపై సమగ్రమైన వైఖరితో ప్రచారం చేయడం, ఎన్నికల పోరాటాన్ని ప్రశాంతంగా ముగిసేట్టు చూడటం ఇప్పుడు కర్తవ్యం. తుది తీర్పు ప్రజలే ఇస్తారు.

## బీజేపీ పార్టీ బూత్ కమిటీల విస్తృతస్థాయి సమావేశం



**తొలి అక్షరం చెన్నారావుపేట,ఏప్రిల్21:** చెన్నారావుపేట మండల కన్వీనర్ దామరుప్పుల శేఖర్ అధ్యక్షతన నర్సంపేట మండలం లోని బూత్ అధ్యక్షులబూత్ కోఆర్డినేటర్ల, బిఎల్ఏ 2 ల విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గ నాయకులు డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహారాములు,వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కంటెస్టెంట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి దళిత మూర్చ జిల్లా కో కన్వీనర్ కూనమల్ల పృథ్వీరాజ్ నెక్కొండ మండల ఇంచార్జ్ గడ్డం ఆంజనేయులు,సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య లు హాజరై వారు మాట్లాడుతూ...బూత్ అధ్యక్షులు, బూత్ కోఆర్డినేటర్,బిఎల్ఏ 2 ముగ్గురు కలిసికట్టుగా పనిచేయాలని చెప్పారు.ఎన్నికల్లో విజయం సాధించాలంటే అధ్యక్షులది ముఖ్యపాత్ర అని చెప్పారు.బిఎల్ఏ 2 బూత్ ఓటర్ లిస్టుపై అవగాహన కలిగి ఉండాలని చెప్పరు.బూత్ అధ్యక్షులు వారి బూతులలో పన్నా ప్రముఖులను నియమించి రోజు ఓటర్లను కలుస్తూ బీజేపీ ఇచ్చిన పథకాలను ప్రజలకు తెలియజేయాలని చెప్పారు.ఇప్పుడు రాబోవు ఎన్నికల్లో ప్రొ. సీతారాం నాయక్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయించి గెలిపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,నియోజకవర్గ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, వివిధ మండల నాయకులు,సీనియర్ నాయకులు,వివిధ మోర్చల నాయకులు,అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శక్తి కేంద్ర ఇంఛార్జులుబూత్ అధ్యక్షులు,బూత్ కోఆర్డినేటర్లు, బూత్ బిఎల్ ఎ2, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అకాల వర్షం వలన నష్టపోయిన రైతులు



**తొలి అక్షరం/పినపాక,ఏప్రిల్21:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో అకాలంగా కురిసిన వర్షానికి రైతులు ప్రజలు తీవ్రంగా నష్టపోయారు.గాలి వాన దుమారంతో వచ్చిన వర్షం రైతుల ఆశలపై నీళ్లు జల్లుతూ... చేతికి వచ్చిన పంటను నోటి దాకా రాకుండా చేసింది. ఆరుగాలం శ్రమించి పండించిన ఆరబోసిన పంటను అకాల వర్షం నీడ ముచడంతో దాన్యమంతా తడిసి ముద్దయ్యాయి. పలువురి మామిడి తోటలు సైతం అకాల వర్షానికి కాసిన ఖాతా నేల రాలిపోయింది.అంతేకాక జిల్లాలోని పినపాక కరకగూడెం తదితర మండలాల్లో వర్షంతో కూడిన గాలి బీభత్సానికి విద్యుత్ స్తంభాలు నివాస గృహాలు భారీ వృక్షాలు నెలకొరిగాయి.పినపాక మండల పరిధిలోని ఇప్పుడు గుంపు గ్రామానికి చెందిన ఎట్టి సమ్మయ్య అనే వ్యక్తి సిమెంటు రేకుల ఇంటిపై తాటి చెట్టు పడటంతో ఇంట్లో ఉన్న సమ్మయ్య నడుముకు గాయాలు అయ్యాయి. సమ్మయ్యకు చెందిన రెండు మేకపోతులు మరణించాయి. వరుణుడి ఆగ్రహానికి తీవ్రంగా నష్టపోయామంటూ రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కరకగూడెం పినపాక మండలంలో రైతన్నలకు తీవ్ర నష్టం వాటిల్లింది. అకాల వర్షం తీవ్ర పెను ప్రభావం చూపించింది.ఒక్క గింజ లేకుండా రాలిపోయిందని రైతులు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు.రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.

## బాబూ సజ్జలా... నా సంగతి నీకు తెలియదు: నరసాపురంలో పవన్ కల్యాణ్ ఫైర్

**పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో వారాహి విజయభేరి సభ**

**హాజరైన పవన్ కల్యాణ్**

**ఈ మధ్యన జగన్ ఎక్కువ మాట్లాడుతున్నాడన్న పవన్**

**జగన్ పేపర్లు లీక్ చేసుకునేటప్పుడు తాను చేగువేరా గురించి చదివానని వెల్లడి**

**సజ్జలా... మీకు డబ్బు, అధికారం ఎక్కువైపోయాయి అంటూ పవర్ ఫుల్ స్పీచ్**

అమరావతి: జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పశ్చిమ గోదావరి జిల్లాలో కూటమి అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారానికి విచ్చేశారు. నరసాపురంలో వారాహి విజయభేరి సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ... సీఎం జగన్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. జగన్ ఈ మధ్యన సభల్లో ఎక్కువ మాట్లాడుతున్నాడని అన్నారు. జగన్ కు ఒకటే చెబుతున్నా... జగన్ నువ్వు శివశివానీ స్కూల్లో టెన్త్, ఇంటర్ పేపర్లు లీక్ చేస్తున్న సమయంలో నేను చేగువేరా గురించి చదువుతున్నా, నోవమ్ చోమ్ స్కీ వంటి పెద్దవాళ్ల గురించి చదువుతున్నా అని వ్యాఖ్యానించారు. నా దగ్గర నీ చిల్లర వ్యవహారాలు ఆపేసెయ్... మీరు నన్ను బూతులు తిట్టినా, నన్ను నానా అన్నా నేను పట్టించుకోను... నేను చాలా తెగించినవాడ్ని... నా తెగింపు ఎంతో జగన్ కు తెలియదు... నువ్వు ఎంత అనుకుంటే అందుకు పదింతలు ఎక్కువే ఉంటుందని పవన్ కల్యాణ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అన్నీ ఆలోచించిన తర్వాతే రాజకీయాల్లోకి వచ్చానని, తనకు భయాలేమీ లేవని అన్నారు. తాను ఒక సమస్యపై వేలెత్తి చూపించానంటే, ఆ సమస్య పరిష్కారం అయ్యేవరకు వేలెత్తి చూపిస్తూనే ఉంటానని అన్నారు. తాను రాజ్యాంగాన్ని సంపూర్ణంగా నమ్మానని, రాజ్యాంగాన్ని పూర్తిగా నమ్మినవాడు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో జనసేన పార్టీ చేసి చూపిస్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. "నేను బయటికి వస్తే ఆయనకు చెందిన చాలా కుక్కలు బయటికి వస్తాయి. వాళ్ల ధైర్యం ఏమిటంటే పవన్ కల్యాణ్ మా సామాజిక వర్గం వాడు కాబట్టి మేం ఏదైనా అనొచ్చు అనుకుంటున్నారు. ఇలాంటి పిచ్చివాగుడు వాగితే తన్ని తగలేస్తాను ఒక్కొక్కడ్ని. మేము మేము కాపులం... మేము మేము డాష్ డాష్ అంటే... పట్టకారు పెట్టి నాలుక బయటికి లాగుతా. పోనీలే అని చాలాసార్లు వదిలేస్తుంటా... పిచ్చి మాటలు మాట్లాడకండి. ఇవాళ సజ్జల గారు చిరంజీవి గురించి మాట్లాడుతున్నారు... ఎన్డీయే కూటమికి ఏపీలో వెన్నుదన్నుగా నిలిచే స్థాయికి పవన్ కల్యాణ్ ఎదిగాడంటే అది చిరంజీవి పుణ్యమే. చిరంజీవి స్థాయి వ్యక్తిని పట్టుకుని, ఎంతమంది వచ్చినా ఏమీ చేయలేరని సజ్జల అంటున్నారు. సజ్జలకు ఒకటే చెబుతున్నా... మీ అందరికీ డబ్బులు ఎక్కువైపోయాయి, అధికారం ఎక్కువైపోయింది, నోటికి ఏదొస్తే అది మాట్లాడడం అలవాటైపోయింది. సూపర్ స్టార్ రజనీకాంత్ వచ్చి చంద్రబాబుకు విషెస్ చెబితే ఆయన్ను కూడా తిట్టేస్తారు వీళ్లు. వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలు బాగున్నాయని చిరంజీవి గారు చెప్పినంతవరకు ఆయన మంచివాడే. కానీ ఇవాళ చిరంజీవి జనసేన పార్టీకి రూ.5 కోట్ల విరాళం ఇచ్చి, కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వండని పిలుపు ఇవ్వగానే చెడ్డవారై పోయారా? వాళ్లెంతమంది వచ్చినా మేం సింహాలం సింగిల్ గా వస్తాం అంటున్నారు... ఎప్పుడైనా మీ ముఖాలు ఒక్కసారి అద్దంలో చూసుకున్నారా...

# తిట్ల దండకం ఆపరా!

ఏం చేయాలనుకుంటున్నావు? అని మిత్రుడి కొడుకుని అడుగుతాడు ఒక ప్రకాష్ రాజు. ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్ కాకుండా బి.ఎ, బి.కాం చేద్దామనుకున్నానంటాడు ఆ మిత్రుడి కొడుకైన కథానాయకుడు వెంకీ. ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్ అంటున్నప్పుడు అవతలవైపు ఉన్న నటుడు అదోలా చూస్తాడు కథానాయకుడిని. నీకంత సీనుందా అన్నట్టు. అందుకే డైలాగు మారుస్తాడు. నిజానికి ఏదైనా చేయగల సీను అందరికీ ఉంటుంది. కాని చేయాలన్న పట్టుదలే ఉండదు. ఆ పట్టుదల మస్తుగా ఉన్నవాళ్ళ గురించి తెలుసుకుందాం. గొప్ప కార్యాలు సాధించాలంటే గొప్పగా పనిచేయాలి మరి.

తెలుగు తేజాలు అన్ని చోట్లా విజృంభిస్తున్నారు. ఒక పక్క ఐ.ఎ.ఎస్సులు, ఐ.పి.ఎస్సులు, ఫారెస్టు సర్వీసుల్లో మంచి ర్యాంకులు సాధిస్తున్నారు. ఐ.ఐ.టి.లు ఇతర ఇంజనీరింగు కోర్సులు, వైద్య విద్యకు సంబంధించి ఒకటి, ఒకటి, రెండు, రెండు అలా ఎన్నో రెండులు, మూడులూ, నాలుగులు %ొ% ఒక్కోటి పది సార్లు టీవీల్లో చెబుతున్నారు, పేపర్లలో ప్రకటిస్తున్నారు. ఇలా ర్యాంకుల మీద ర్యాంకులు తెలుగు తేజాలు తెస్తున్నారు. ఇన్ని మంచి ర్యాంకులు వస్తున్నాయి వీళ్ళకు పోటీదారులు లేరా అనుకుంటే పొరబాటే. వాళ్ళ మధ్య యమ పోటీ ఉంటుంది. ఏమేమి చదివావు అనడిగితే మాత్రం అబ్బే ఫలానావి చదవనేలేదస్సలు అని చెప్పొచ్చు. నిజం చెప్పక పోవచ్చు. ఐతే ఎవరి చదువు వాళ్ళు చూసుకుంటారు కాని ఇతరులను చదవకుండా చేయడం, ఇతరులను రెచ్చిపోయేలా మాట్లాడడం చేయరు వాళ్ళు. అలాంటి వాటి కోసం సమయాన్ని వృథా చేయనే చేయరు. అది నిజమైన పోటీ అంటే. పరుగు పందెంలోనో, అలాంటి ఇంకో పోటీలోనో ఎవరి సామర్థ్యం వాళ్ళు చూపిస్తుంటారు. పక్కవారిని చూస్తుంటారు కాని వారికి ఆటంకం కలిగించరు. ఒకరిని చూసి ఒకరు ఇంకా ఎక్కువగా చదివి తమని తాము నిరూపించుకుంటారంతే. ఇక రాజకీయ పోటీదారుల గురించి చూద్దాం. ఎవరైనా సరే ఒకరిని తిట్టాలన్నా, ఓ మాట అనాలన్నా పెద్దగా చదువు అవసరమే లేదు. కాస్త నిర్మొహమాటం కావాలంతే. ఇతరులు ఏమనుకుంటున్నారన్న ధ్యాసను కాస్త%ొ% కాదు కాదు పూర్తిగా%ొ% పక్కన పెట్టాలంతే. అప్పుడు నోరు, బుద్ధి అన్నీ సమాజాన్ని, మనుషులను మరచిపోయి తమ అరివీర భయంకరమైన ప్రతాపాన్ని చూపిస్తాయి, ఇప్పుడు ఎండ చూపిస్తున్నట్టు. అసలు ఇన్ని సందర్భాలు, ఇన్ని పదాలు, ఇన్ని ఆలోచనలు, ఇన్ని ప్రయోగాలు ఒక్క తెలుగు రాజకీయ వీరులకే సాధ్యమా లేక అన్ని భాషలవారూ ఇలాగే ఉన్నారా అన్న అనుమానమూ వస్తుంది. అలా కనుక్కున్నప్పుడు తేలిందేమిటంటే కేరళ, పంజాబ్, కర్ణాటక, మహారాష్ట్ర ఆ జాబితా కిందికి వస్తాయి. ఇదంతా కూడా గూగుల్ తల్లి అందించిన సమాచారం. మరి ఇవే తెలుగు తేజాలు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఎలా ప్రవర్తిస్తున్నారు అని ఒక్కసారి చూస్తే విసుగొస్తుంది. ఓ దేశమంతా ఇలానే ఉంది. విలువలు పడిపోతున్నాయి అని సర్దుకుంటే మనమేమీ చేయలేము. వాళ్ళకి ఎవరు చెప్పాలి మరి మంచి విషయాలు. అధికారం మినహా ఇతర విలువల గురించిన ధ్యాసే ఉండదు. ప్రపంచం వేడెక్కిపోతోంది. మన దేశం, మన రాష్ట్రాలు కూడా. మొదట మనల్ని మనం సరిదిద్దుకుందాం అనుకొని చెట్లను పెంచడం, నీటిని జాగ్రత్తగా భూమిలోకి పంపడం ఇలా ఇంకెన్నో చర్యల గురించి ఒక్క పార్టీ వారైనా తమ మ్యానిఫెస్టోల్లో పెట్టారా? పైన చెప్పుకున్నట్టు ఎవరి చదువులు వాళ్ళు చదివినట్టు ఇతరులను తిట్టకుండా లేదా తగుమాత్రం తిట్టి ప్రజల కోణంలో ఎవరైనా మాట్లాడుతున్నారా? అసలు తిట్లకి విమర్శకి తేడా తెలుసుకోవాలి వీళ్ళు. ప్రజల పార్టీలు మినహా ఇతరులు నిజంగా ప్రజలకేమి కావాలి అని ఆలోచించే క్రమంలో ఉన్నారా అంటే లేదనే చెప్పాలి. ఎంతసేపూ సభల్లో, సమావేశాల్లో ఇతరులను మొదట తిట్టి ఆ తరువాత సమయం మిగిలితే తామేమి చేస్తామో చెబుతున్నారు కాని అసలు ప్రజలకు తామేమి చేస్తాము, నిజంగా వారి జీవితాల్లో ఎలా వెలుగులు నింపాలి అన్న ఆలోచన రాదు. తమ, తమ కుటుంబ, తమ పార్టీల్లో వెలుగులు నింపడమే ప్రధానం అని తెలిసిపోతూనే ఉంటుంది. ఇంతకు ముందు పాలించినోళ్ళు సరిగా ఉద్యోగాలివ్వలేదు. మేము ఉద్యోగావకాశాలను బాగా కల్పిస్తామని చెబుతారు. ఉద్యోగం ఇవ్వడానికి, ఉద్యోగావకాశం కల్పించడానికి తేడా దండిగానే ఉంది. మనం జాగ్రత్తగా వింటుండాలి వీళ్ళ మాటలు. మొదట వాళ్ళు చేయలేదని చెప్పి మరీ తామేం చేస్తామో చెబుతారు. పైకలా చెప్పినా మొదటిదే ముఖ్యం ఓట్లు అటుపక్క పోకుండా చూసుకోవడానికి. ప్రజల తరపున మాట్లాడేవారిని ట్రోలింగ్ చేస్తున్నారు. సభ్య సమాజంలోనివారు చదవలేని, దిగజారిన భాషలో సందేశాలు పెడుతూ తమ నైజం చూపుతున్నారు. క్రికెట్ మైదానంలో కొన్ని దేశాల క్రీడాకారులు ప్రత్యర్థులను నానా మాటలూ అంటుంటారు. దాన్ని స్లెడ్జింగ్ అంటారు. ఇప్పుడు అన్ని టీముల వాళ్ళు ఒక్కో జట్టుగా ఏర్పడి ఐ.పి.ఎల్ ఆడుతున్నారు. తమ తమ జట్లలో కొట్టుకున్నంత పని చేసినోళ్ళు కూడా ఇక్కడ ఐకమత్యంగా ఆడాలి. ఇక్కడ రాజకీయాల్లోనూ అలాగే ఉంది అన్ని పార్టీలు చుట్టేసుకొచ్చినోళ్ళు ఇప్పుడు తమకవసరమైన పార్టీలో చేరు 'దోస్త్ మేరా దోస్త్' అని కలిసిపోయి పనిచేస్తున్నారు. ఈ పార్టీకే ఓట్లేయమని మరీ అడుగుతున్నారు.